# గ్రామ సభను గ్రామ సర్పంచ్ దర్శనం మోహన్ అధ్యక్షతనలో నిర్వహించారు





**జిల్లాలో 70 గ్రామాలను హైలెట్ ప్రాజెక్టు గ్రామాలుగా తీసుకోవడం జరిగింది**

**గ్రామ సభలకు హాజరైన పై అధికారులు, రైతులు గ్రామ ప్రజలు**

**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి,) జూలై. 9** ఇందల్వాయి మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ లో భూభారతి భూముల రీ సర్వే గ్రామ సభలను గ్రామ సర్పంచ్ దర్శనం మోహన్ అధ్యక్షతనలో నిర్వహించారు.అనంతరం ఏడి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు గ్రామసభ ద్వారా అవగాహన కల్పించారు. జిల్లాలోని 70 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు గ్రామాలుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీనిలో మూడు గ్రామాలను ఎంపిక చేయగా మొదటి విడతగా మల్లాపూర్ గ్రామంలో భూముల రీ సర్వే డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని ప్రజలకు సూచించారు.రెండో విడతగా గౌరారం, మూడో విడతగా వెంగల్పాడు గ్రామాలలో రీ సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటగా గ్రామం యొక్క విస్తీర్ణాన్ని డిజిటలైజేషన్ చేసి దాని తర్వాత కాలువలు రోడ్లు ప్రాజెక్టులు వాటిని కూడా రీ సర్వే చేసి డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. గతంలో 1920,1930, సంవత్సరాలలో చైను గొలుసులతో భూములను కొలిచే వారన్నారు. ఇప్పుడు డిజిటలైజేషన్ సర్వేతో శాటిలైట్ ద్వారా గ్రామ సరిహద్దు ముఖ్య ప్రాధాన్యతగా గ్రామ కంటాలు అనగా ఇండ్లు స్కూల్ భవనాలు రోడ్లు వంటివి సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టాదారు పాసు బుక్కు ఉన్నవారు ఒక ఏరియాకు పది సర్వే నంబర్లు కేటాయించినట్లయితే ఆ పది నంబర్లు పూర్తయ్యే వరకు వాటిని డిజిటల్జైజేషన్ చేసి కొత్త సర్వే నంబర్ ఇవ్వడం జరుగుతుందన్నారు ఒక కుటుంబంలో నాలుగు ఎకరాల భూమి ఉన్నట్లయితే ఇద్దరు కుమారులు ఉంటే ఇప్పుడే ఎవరిది వారు చేయించుకొని చేయించుకోవాలన్నారు దీనికి నూతన భూదాద్ ద్వారా పట్టనంబర్ ఇవ్వడం జరుగుతుందన్నారు పట్టాతో రిజిస్ట్రేషన్ తో సమానం అని తెలిపారు సర్వే చేసిన రైతులకు భూదార్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు శనివారం ఆదివారం తప్ప సోమవారం గ్రామంలో సర్వేకు గ్రామ పెద్దమనుషులను గ్రామస్తులను పిలవడం జరుగుతుందని వారి సమక్షంలోనే భూభారతి రీసర్వేణు నిర్వహించడం డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతి రీ సర్వే చేసిన తర్వాత ఏమైనా తప్పులు ఉన్నట్లయితే 60 రోజులలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు 60 రోజులు దాటిన తర్వాత తమ పరిధిలో పరిష్కరించే అవకాశం లేదని తెలిపారు ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నట్లయితే హైకోర్టును సంప్రదించాల్సి వస్తుందని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దర్శనం మోహన్ , ఉప సర్పంచ్ కళావతి, పంచాయతీ కార్యదర్శి సుప్రియ, గ్రామ రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా యాప్‌ను తొలగించాలి

... సీఎం గారు;ఆరు గ్యారెంటీల అమలేక్కడా..?

...ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన నీచమైన చరిత్ర నీది

..హైడ్రా పేరుతో పేదలకు శోకసంద్రం.. ... ఇలాగే నిరంకుశ పాలన కొనసాగిస్తే ఖబర్దార్ సీఎం రేవంత్ రెడ్డి

... కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావులపై,అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి.. .. ఇక రానున్న భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదే..!

... తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు పాశంకుమార్

**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి) జులై. 9** ఇందల్వాయి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశంకుమార్ మండల సీనియర్ నాయకులు మారంపల్లి సుధాకర్ నామల గంగాధర్ ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించారు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు యూరియా యాప్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన లో భాగంగా ఆరు గ్యారంటీల ఎక్కడ అమలుపరిచారు తెలపాలన్నారు. ఆర్ గ్యారంటీల పేరుతో పేద ప్రజలను మోసం చేసిన నీచమైన చరిత్ర మూటగట్టుకున్నా దన్నారు. హైడ్రా బాధితుల ఉసురు సీఎం రేవంత్ రెడ్డికి తగులుతుందని మండిపడ్డారు వృద్ధులకు,వితంతువులకు, వికలాంగుల పెన్షనర్లకు. బీడీ కార్మికులక పెంచుతామన్న పెన్షన్స్, ఇప్పటివరకు అమలు పరచకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడపిల్లల కు స్కూటీలు ,ఆడపడుచుల పెళ్ళికి తులం బంగారం, హామీలు ఏమైనాయని వారు విలేకరుల సమక్షంలో దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు




పాశంకుమార్, మండల సీనియర్ నాయకులు మారంపల్లి సుధాకర్, నామాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రామారెడ్డి నూతన ఎస్సై టి. మురళిని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ గైని శ్రీకాంత్

**ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్న ఎస్సై**

**కామారెడ్డి రూరల్ జూలై 9 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా రామారెడ్డి పోలీస్ స్టేషన్ నూతన సబ్ఇన్స్పెక్టర్ (ఎస్సై)గా బాధ్యతలు స్వీకరించిన టి. మురళిని జర్నలిస్ట్ గైని శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టి. మురళి గతంలో తాడ్వాయి, దోమకొండ, కామారెడ్డి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు చేరువగా ఉండి సమర్థవంతమైన పోలీసింగ్‌తో మంచి గుర్తింపు పొందారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం, శాంతిభద్రతల పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించడం ద్వారా ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల బదిలీపై రామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు వచ్చి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై టి. మురళి మాట్లాడుతూ, రామారెడ్డి మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. చిన్నచిన్న వివాదాలను కోర్టుల వరకు తీసుకెళ్లకుండా పరస్పర చర్చలు, రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని సూచించారు. "రాజీమార్గమే రాజమార్గం" అనే భావనతో ప్రజలు ముందుకు రావాలని కోరారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని, నేరాల నియంత్రణ, మహిళల భద్రత, యువతలో చట్టాలపై అవగాహన పెంపొందించడం, ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడం తన ప్రధాన లక్ష్యమని ఎస్సై పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని హెచ్చరించారు. జర్నలిస్ట్ గైని శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న పోలీసు అధికారులకు మీడియా ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. రామారెడ్డి మండలంలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై టి. మురళికి పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.




# ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎంపీ ధర్మపురి అరవింద్



**20 లక్షలతో కొత్తగా నిర్వహించిన రెండు అదనపు గదులను ప్రారంభించిన ఎంపీ**



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి ) జులై. 9** ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో వీడిసి కళ్యాణమండపం, జడ్పీహెచ్ఎస్ ఎల్లారెడ్డిపల్లి స్కూలు నందు 27లక్షలతో కొత్తగా నిర్మించిన రెండు అదనపు గదులను ప్రారంభించారు.పాఠశాలలోనీ సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం పాఠశాలను మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, బిజెపి మండల అధ్యక్షుడు మఠంల శేఖర్.జెల్లెల శ్రీనివాస్,బిజెపి మాజీ అధ్యక్షుడు నాయుడి రాజన్న.కార్యకర్తలు, గ్రామస్తులు. తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్ హైస్కూల్లో డ్రగ్స్ పై డ్రాయింగ్ కాంపిటీషన్..

**కరస్పాండెంట్ కిషోర్ సార్ ఆధ్వర్యంలో నిర్వహించారు...**

**ప్రజా జ్యోతి బోధన్ జులై 9..** . బోధన్ పట్టణంలో ఇందుర్ హై స్కూల్ లో గురువారం నాడు పోస్టర్ కాంపిటీషన్ పెద్ద ఎత్తున నిర్వహించారు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ 2026. భాగంగా నిజాంబాద్ పోలీస్ సెక్యూరిటీ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కాంపిటీషన్లో ఇందుర్ హై స్కూల్ విద్యార్థులు 300 మంది. కాంపిటీషన్లో పాల్గొనడం విశేషం. ఈ కాంపిటీషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ ఎ సి పి శ్రీనివాస్ పాల్గొని ముఖ్య అతిథిగా అత్యంత దగ్గర ఉండి పర్యవేక్షించారు. మాదక ద్రవ్యాలు యువతపై దుష్ప్రభావం శీర్షికపై విద్యార్థులు రూపొందించిన పోస్టర్లను విరుత్నంగా చూజ్ లైఫ్ నో డ్రగ్స్ మాఫియాపై మాఫియా అంశాలను బోధన్ ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందూర్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమమా నికి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం

# ఇందుర్ హైస్కూల్లో డ్రగ్స్‌పై డ్రాయింగ్ కాంపిటీషన్..

**కరస్పాండెంట్ కిషోర్ సార్ ఆధ్వర్యంలో నిర్వహించారు...**



**ప్రజా జ్యోతి బోధన్ జులై 9..** బోధన్ పట్టణంలో ఇందుర్ హై స్కూల్ లో గురువారం నాడు పోస్టర్ కాంపిటీషన్ పెద్ద ఎత్తున నిర్వహించారు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ 2026. భాగంగా నిజాంబాద్ పోలీస్ సెక్యూరిటీ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కాంపిటీషన్లో ఇందుర్ హై స్కూల్ విద్యార్థులు 300 మంది. కాంపిటీషన్లో పాల్గొనడం విశేషం. ఈ కాంపిటీషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ ఎ సి పి శ్రీనివాస్ పాల్గొని ముఖ్య అతిథిగా అత్యంత దగ్గర ఉండి పర్యవేక్షించారు. మాదక ద్రవ్యాలు యువతపై దుష్ప్రభావం శీర్షికపై విద్యార్థులు రూపొందించిన పోస్టర్లను విరుత్నంగా చూజ్ లైఫ్ నో డ్రగ్స్ మాఫియాపై మాఫియా అంశాలను బోధన్ ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందూర్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమమా నికి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం

# వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో యువత భాగస్వామ్యం కావాలి

-మొదటిపేజీ తరువాయి

యువజన కార్యక్రమాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని సులభంగా పొందవచ్చని తెలిపారు. యువత తమ ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి మై భారత్ పోర్టల్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, ముఖ్యంగా యువత ముందుండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ కరపత్రాల ద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రధాన పథకాలు, యువతకు అందుబాటులో ఉన్న అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు చేరవేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని యువత ఎక్కువ సంఖ్యలో మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి, వివిధ జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ వార్తకు ఫోటో క్యాప్షన్: "కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా అధికారులు."

# ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో వరి సాగు తగ్గించి ఆరుతడి పంటల వైపు మళ్లాలి







**మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపు**

**రైతు వేదికల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశం**

**కామారెడ్డి, జూలై 9 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో "ఎల్-నినో" ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు ముందస్తుగా అప్రమత్తమై నీటి వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. అధిక నీటి అవసరం ఉండే వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో మంచి దిగుబడి ఇచ్చే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు పలు కీలక సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో రైతులు సంప్రదాయంగా పెద్దఎత్తున వరి సాగు చేస్తున్నప్పటికీ, ప్రస్తుతం నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపికలో మార్పు అవసరమని పేర్కొన్నారు. తక్కువ నీటితో సాగు చేయగలిగే పంటలను ఎంచుకోవడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవడంతో పాటు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మొక్కజొన్న, సోయాబీన్, పెసర్లు, అలసందలు, మినుములు, కందులు, పత్తి, వివిధ రకాల కూరగాయల పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ పంటలు తక్కువ నీటితో సాగు చేయవచ్చుని, వర్షాభావ పరిస్థితుల్లోనూ రైతులకు ఆర్థికంగా తోడ్పడతాయని వివరించారు. జిల్లాలోని ప్రధాన నీటి వనరులైన నిజాంసాగర్, పోచారం, కౌలాస్ నాలా రిజర్వాయర్లలో ప్రస్తుతం నీటి నిల్వలు, నీటి ప్రవాహం ఆశించిన స్థాయిలో లేవని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో పెద్దఎత్తున వరి సాగు చేపడితే నీటి కొరత మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి రైతు వేదికలో వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరుతడి పంటల సాగు విధానాలు, విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై రైతులకు సమగ్ర సమాచారం అందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై పంటల మార్పు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి, జిల్లాలో నీటి వనరుల సంరక్షణతో పాటు రైతులకు నష్టాలు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరుపై సమగ్ర పరిశీలన**

**రికార్డుల నిర్వహణ, సీలింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు**



**కామారెడ్డి, జూలై 9 (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల) భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఈవీఎంలను భద్రపరిచే గోదాంలో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ అమలవుతున్న భద్రతా ప్రమాణాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థ, నిరంతర పర్యవేక్షణ వంటి అంశాలను పరిశీలించి, అన్ని కెమెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే వెంటనే సరిచేసే చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గోదాంలో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నియంత్రణ విధానం, రికార్డుల నిర్వహణ, సీలింగ్ ప్రక్రియ, తాళాల భద్రత తదితర అంశాలను పరిశీలించి, ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా అన్ని విధానాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా 24 గంటల పర్యవేక్షణ కొనసాగించాలని, గోదాంలోకి అనుమతి ఉన్న అధికారులు మాత్రమే ప్రవేశించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి తనిఖీ వివరాలను రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయడంతో పాటు భద్రతా వ్యవస్థను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, విశ్వసనీయంగా కొనసాగేందుకు ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గోదాంలో భద్రతా ప్రమాణాల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ తనిఖీ సందర్భంగా సంబంధిత ఎన్నికల శాఖ అధికారులు, భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సదాశివనగర్ కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా రుస్తుం నవీన్ రావు నియామకం

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడి హామీ**



**కామారెడ్డి రూరల్ జూలై 9 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా భూంపల్లి గ్రామానికి చెందిన రుస్తుం నవీన్ రావును నియమించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కామారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున సూచనలు, ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రుస్తుం నవీన్ రావు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కామారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జునతో పాటు పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ మండలంలోని బీసీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. యువత, బీసీ వర్గాలను పార్టీ వైపు మరింతగా ఆకర్షించి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నియామకంతో భూంపల్లి గ్రామంతో పాటు సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనందం నెలకొంది. పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రుస్తుం నవీన్ రావును శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఇస్తుందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ విస్తరణ కోసం సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలి

**కామారెడ్డి రూరల్, జూలై 9 (ప్రజా జ్యోతి** బడిబాట--2026 విద్యార్థుల నమోదు కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు, విద్యాశాఖ అధికారి సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతంబడిబాట విద్యార్థుల నమోదులో కామారెడ్డి జిల్లా రాష్ట్రవ్యాప్తంగా నాలుగో స్థానంలో కొనసాగుతుండగా, ఇదే ఉత్సాహాన్ని కొనసాగించి మొదటి స్థానాన్ని సాధించే దిశగా ప్రతి పాఠశాల కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం నమోదుతో పోలిస్తే ఈ ఏడాది మరింత మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పాఠశాల వయస్సు పిల్లలను గుర్తించి ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకుండా చూసుకోవాలని, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఆంగ్ల మాధ్యమ బోధన, డిజిటల్ తరగతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. బడిబాటను కేవలం కార్యక్రమంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఉపాధ్యాయుడు తమ పరిధిలోని ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గత సంవత్సరం కంటే అదనంగా 10 శాతం విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని అధిగమించి విశేష ప్రతిభ కనబరిచిన మాచారెడ్డి మండల విద్యాధికారి సురభి దేవేందర్ రావు, తాడ్వాయి మండల విద్యాధికారి రామస్వామి, కల్వరాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎర్రాపహాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంగారెడ్డిలను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించి అభినందించారు. వారి సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ప్రతి ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాలకు నిర్దేశించిన విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా అధిగమించాలని, అవసరమైతే గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, విద్యా కమిటీలు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల సహకారంతో ఇంటింటికీ వెళ్లి విద్యార్థులను చేర్పించాలని కలెక్టర్ సూచించారు. విద్యాభివృద్ధిలో కామారెడ్డి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీ గిరి, జిల్లా విద్యాధికారి మల్లిఖార్జున్, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు నాగవేందర్, వేణుగోపాల్, వివిధ మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## తడి--పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాలి

**గూడెం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించిన గ్రామ పంచాయతీ**



**కామారెడ్డి, జూలై 9 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో స్వచ్ఛ గ్రామం--ఆరోగ్యకర గ్రామం లక్ష్యంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడంపై గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి వచ్చే తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా నిల్వ చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. తడి చెత్తతో సేంద్రీయ ఎరువు తయారు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్, గాజు, లోహాలు వంటి పొడి చెత్తను వేరుగా ఉంచడం వల్ల వాటిని రీసైక్లింగ్‌కు పంపించే అవకాశం ఉంటుందని వివరించారు.

